www.manasamajam.com

Contact నంబర్స్ 9014823869, 9505285656

# మన సమాజం

తెలుగు డిజిటల్ దినపత్రిక

Truth towards the Society

చైర్మన్ : పార్వతి సురేష్ కుమార్

ఎడిటర్ : పార్వతి రాజేష్ కుమార్

infmanasamajam@gmail.com | సంపుటి : 2 | సంచిక : 100 | ఆదివారం 17 డిసెంబర్ 2023 | పేజీలు : 8




# బీఆర్ఎస్ ఇంకా మారలేదు



- 'కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారు
- అయినా బీఆర్ఎస్ మారలేదు
- ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే ప్రతిపక్షంలోకి కాదు బయటికి పంపిస్తారు
- ప్రగతిభవన్ గేట్లు బద్దలు కొట్టి ప్రజలకు ప్రవేశం కల్పించాం
- ప్రజాభవన్‌లో ప్రజావాణిని బీఆర్ఎస్ నేతలు భరించలేకపోతున్నారు
- తెలంగాణ కోసం డీఎస్పీ ఉద్యోగానికి రాజీనామా చేసిన నళినికి ఏ పదవి ఇవ్వలేదు.
- ఆ పని చేసుంటే కేసీఆర్ కు సీఎం స్థానంలో కూర్చునే అవకాశం దక్కేది
- ప్రగతి భవన్‌లోకి రానివ్వలేదని ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారన్న రేవంత్
- బీఆర్ఎస్ వైఖరి మార్చుకోకుంటే... ప్రజలు ఎక్కడ ఉంచాలో అక్కడే ఉంచుతారు
- ప్రగతి భవన్ ముందు ఇనుప కంచెలు బద్దలు కొట్టి ప్రజలకు చేరువ చేశామన్న సీఎం
- తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినవారు ప్రతిపక్షంలో కూర్చున్నారన్న సీఎం
- పేద రైతులకు ఎకరాకు రూ.1960 రాగా.. కేసీఆర్ ఫామ్ హౌస్ వడ్లకు రూ.4250 వచ్చాయని విమర్శ

హైదరాబాద్

ప్రతిపక్ష నేతగా ఎవరికైనా సీనియర్లకు అవకాశమిస్తారేమో అనుకున్నామని, కానీ బీఆర్ఎస్ పార్టీ కుటుంబ పాలనకే పరిమిత మవుతుందని మరోసారి నిరూపించారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో బీఆర్ఎస్ తరపున అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడడంపై రేవంత్ ఈ విమర్శలు చేశారు. శనివారం అసెంబ్లీలో గవర్నర్ స్పీచ్‌కు ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో రేవంత్‌రెడ్డి రిప్లై ఇచ్చారు. 'కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. అయినా బీఆర్ఎస్ మారలేదు. ఇప్పటికైనా తీరు -మిగతా3లో



## అయ్యప్ప భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయండి

- కేరళ సీఎంకు కిషన్‌రెడ్డి లేఖ
- కేంద్ర ప్రభుత్వం తరపున అవసరమైన సహాయంచేస్తాం
- కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ
- ఇటీవల తొక్కిసలాటలో బాలిక మృతిచెందడం అత్యంత బాధాకరం
- తెలుగు భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.. ఆదుకోవాలని వినతి

వివరాలు 2లో..

# అసెంబ్లీలో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

- రాష్ట్రాన్ని సంపదతో ఇస్తే అప్పులకుప్పగా మార్చారంటూ కేటీఆర్‌పై విరుచుకుపడిన భట్టి
- గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో రచ్చ
- మొదలుపెట్టీ పెట్టడంతోనే దాడి సరికాదని కేటీఆర్‌కు భట్టి హితవు
- పదేళ్లలో రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని మండిపాటు
- కొందరు ఎన్నారైలకు ప్రజాస్వామ్య స్ఫూర్తి తెలియదని కేటీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్ ఎద్దేవా
- రేవంత్ సభను తప్పుదోవ పట్టిస్తున్నారన్న హరీశ్‌రావు
- సోనియాను బలిదేవత అన్నదెవరో ప్రజలకు తెలుసన్న కేటీఆర్



హైదరాబాద్

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై తెలంగాణ అసెంబ్లీలో అధికార, ప్రతిపక్షాల మధ్య వాడివేడి చర్చ జరిగింది. నేడు సమావేశాలు ప్రారంభం కాగానే కేటీఆర్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధ్య మాటల యుద్ధం ప్రారంభమైంది. కేటీఆర్ మాట్లాడుతూ.. గవర్నర్ ప్రసంగం తప్పుల తడకగా ఉందని ఆరోపించారు. మధ్యలోనే కల్పించుకున్న భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్.. 2014కు ముందు అన్యాయం జరిగిందనే తెలంగాణ కోసం కొట్లాడామన్నారు. ప్రసంగం మొదలుపెట్టీ పెట్టడంతోనే దాడి సరికాదని కేటీఆర్‌కు హితవు పలికారు. సంపదతో ఇచ్చిన రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. బాగు చేయాల్సిన రాష్ట్రాన్ని ధ్వంసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షకోట్ల రూపాయలు వృథా చేశారని, పదేళ్లపాటు విధ్వంసం చేశారని ఆరోపించారు. -మిగతా3లో

## వైనాట్ 15 అంటున్న టీ కాంగ్రెస్

హైదరాబాద్,

అసెంబ్లీ ఎన్నికల్లో విజయం తర్వాత దూకుడు మీదున్న కాంగ్రెస్ అదే జోష్‌తో పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలే లక్ష్యంగా పని చేస్తుంది. ఓ వైపు కీలక నేతలు ప్రభుత్వంలో వివిధ మంత్రిత్వ శాఖల్లో ఉండగా గ్రౌండ్‌లో మాత్రం పార్టీ నేతలు , ఎమ్మెల్యేలు, పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జులు మాత్రం లోక్ సభ ఎన్నికల కోసం అప్పుడే వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం పార్లమెంట్ ఎన్నికల్లోపు తన పాలన మార్కును చాటాలని భావిస్తున్నారు. తద్వారా అనుకున్న లక్ష్యాన్ని సాధించడం పెద్ద కష్టమేమి కాదని పీసీసీ చీఫ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నారని తెలుస్తోంది. -మిగతా3లో





## బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతే!


- బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు
- కేసీఆర్ కుటుంబం సహా బీఆర్ఎస్ నేతలు విదేశాలకు పారిపోయే అవకాశం ఉంది
- అధికారం పేరిట కేసీఆర్ కుటుంబం సహా బీఆర్ఎస్ నాయకులు ప్రజల సొమ్మును దోచుకుతిన్నారు.
- అవినీతి భాగోతాలు బయటపడతాయనే భయం వాళ్లలో ఉంది
- కేసీఆర్ సహా కుటుంబ సభ్యుల పాస్ పోర్ట్ సీజ్ చేయాలి
- అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ నేతలు దోచుకు తిన్నారని ఆరోపణ
- అవినీతిని బయటపెట్టి వెంటనే చర్యలు తీసుకోవాలన్న బండి సంజయ్
- అంతకంటే ముందే వారి పాస్ పోర్టులను సీజ్ చేయాలని సూచన

కరీంనగర్

బీఆర్ఎస్ జాతీయ ప్రెసిడెంట్ కేసీఆర్, ఆయన కుటుంబం సహా ఆ పార్టీ నాయకుల పాస్‌పోర్టులను జప్తు చేయాలని.. లేదంటే వారు దేశం విడిచి వెళ్లిపోయే ప్రమాదం ఉందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఎంపీ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబం సహా బీఆర్ఎస్ నేతలు విదేశాలకు పారిపోయే అవకాశం ఉందని.. వాళ్ల పాస్‌పోర్టులు సీజ్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అధికారం పేరిట కేసీఆర్ కుటుంబం సహా బీఆర్ఎస్ నాయకులు ప్రజల సొమ్మును దోచుకు తిన్నారు. అవినీతి భాగోతాలు బయటపడతాయనే భయం వాళ్లలో ఉంది. అందుకే వాళ్ల పాస్‌పోర్టులు సీజ్ చేయండి. లేకుంటే దేశం విడిచిపోయే ప్రమాదం ఉందని బండి సంజయ్ అన్నారు. బంగారు పళ్లెంలో పెట్టి -మిగతా3లో

# బురద జల్లడం మానుకోండి

- ప్రజాస్వామ్యాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఖూనీ చేశారు
- ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌కు కనీసం మాట్లాడే అవకాశం కూడా కల్పించలేదు
- సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలన్నీ సత్య దూరమైనవే
- మాజీ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు
- నేను కూడా మిమ్మల్ని సభ నుంచి వెళ్లనీయను:
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు హరీశ్ రావు కౌంటర్
- రికార్డులు చెక్ చేసుకోవాలని అధికార పార్టీకి హరీశ్ రావు సూచన



హైదరాబాద్

ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్‌రెడ్డి ఖూనీ చేశారని మాజీ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. శనివారం అసెంబ్లీ ముగిసిన అనతంతరం ఆయన మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌కు కనీసం మాట్లాడే అవకాశం కూడా కల్పించలేదని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలన్నీ సత్య దూరమైనవేనన్నారు. 'ప్రజాస్వామ్యయుతంగా ఉంటామని చెప్పి మాకు మాట్లాడే అవకాశమెందుకు ఇవ్వలేదు. మా గొంతు నొక్కే ప్రయత్నం చేశారు. పీవీ నరసింహారావు చనిపోతే కాంగ్రెస్ పెద్దలు కనీసం నివాళులర్పించలేదు. గుంటెడు జాగా కూడా ఇవ్వలేదు. మాజీ సీంఎ అంజయ్యనూ కాంగ్రెస్ పార్టీ అవమానించింది' అని హరీశ్‌రావు గుర్తు చేశారు. 'అమరులకు ప్రతి సారి నివాళులు అర్పించిన -మిగతా3లో



## హమాస్ అంతమే ధ్యేయంగా ఇజ్రాయెల్ సైన్యం దాడులు

- పొరపాటున ముగ్గురు బందీలను చంపిన ఇజ్రాయెల్ సైన్యం
- హమాస్ చెరలో బందీలుగా ఉన్న ముగ్గురు వ్యక్తులను ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) కాల్చి చంపింది
- మరోమారు ఈ తప్పిదం జరగకుండా జాగ్రత్త పడతాం

2



## లోక్‌సభ అలజడి ఘటన.. మరో అరెస్ట్

రాజస్థాన్ నాగౌర్ జిల్లాకు చెందిన మహేష్..

ఘటన జరిగిన తేదీన ఢిల్లీకి వచ్చినట్లు పోలీసులు నిర్ధారన

తొలుత నలుగురి అరెస్ట్.. ఈ కుట్ర కేసులో కీలక నిందితుడిగా లలిత్‌నే

2

# తమకు న్యాయం జరిగేంత వరకు బెల్లంపల్లి నుండి కదిలే ప్రసక్తే లేదు

**ఆరిజిన్ డైరీ ఎండి,సిఈవో**

**బెల్లంపల్లి డిసెంబర్:16: మన సమాజం:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి వ్యాపారం అభివృద్ధి చేసుకోవడానికి సహాయం కోరితే సహాయం చేయకపోగా తమ వద్ద నుండి అధిక మొత్తంలో డబ్బులు వివిధ రకాలుగా వసూలు చేయడమే కాకుండా తమపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించడం,తమ ఆస్తులను సైతం సీజ్ చేయించడం దారుణం అని ఆరిజిన్ డైరీ ఎండి ఆదినారాయణ,సిఈఓ శేజల్ లు అన్నారు.బెల్లంపల్లిలో వారు మాట్లాడుతు గత 10 సంవత్సరాల నుండి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆగడాలకు నియోజకవర్గంలోని రైతులు,ప్రజలు విసుగు చెంది ఎన్నికల్లో బుద్ధి చెప్పడం జరిగిందని,తన ఓటమిని ఒప్పుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఆరిజిన్ డైరీ మంచి ఉద్దేశ్యంతోనే రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి,యువతకి ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో సంస్థను బెల్లంపల్లికి తీసుకురావడానికి సన్నాహాలు చేసిందని అన్నారు. ఆ సమయంలో రాఖీ పౌర్ణమి రోజున సంస్థ ఏర్పాటు కోసం మాజీ ఎమ్మెల్యే కూడా భూమి పూజ చేశారని తెలిపారు.ఈ సందర్భంగా ఆయనకు కొంత నగదు కూడా ఇవ్వడం జరిగిందని,గత సంవత్సరం కాలంగా తమను బెల్లంపల్లికి రాకుండా తమపై తప్పుడు కేసులు పెట్టి,స్థానిక పోలీస్ వ్యవస్థను తన వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకున్నారని ఆరోపించారు.ఇప్పటికీ తమ ఆస్తులు తమ ఆధీనంలో లేవని దీంతో తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. ప్రధానంగా ఆయన తమను ఇబ్బంది పెడుతున్నారని సాక్ష్యాధారాలతో సహా ఫిర్యాదులు చేసినా కూడా పోలీస్ వ్యవస్థ



పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఏ రాజకీయ నాయకుల కోసం గాని,ఎవరికి వత్తాసు పలకడానికి తాము రాలేదని మాకు జరిగిన అన్యాయం కోసమే పోరాడుతు న్నామని న్యాయం జరిగేంతవరకు పోలీస్ స్టేషన్ ల నుంచి కదిలేదే లేదన్నారు.తమపై దాడికి పాల్పడిన దోషులపై చట్టపరంగా వారిపై యాక్షన్ తీసుకోవాలని వారు డిమాండ్ చేశ

## దొంగ పట్ల జాగ్రత్తగా ఉండగలరు



**చిట్యాల డిసెంబర్ 16 )మన సమాజం )** ఈ ఫోటోలో ఉండే వ్యక్తి దొంగతనాలకు పాల్పడేవాడు శనివారం నాడు చిట్యాల రైల్వే స్టేషన్ లో దిగినాడు. తాళాలు వేసిన ఇల్ల తాళం పగలగొట్టి దొంగతనాలకు పాల్పడతాడని కావునా ఈ వ్యక్తి చిట్యాల పరిసర ప్రాంతాల్లో,చుట్టు పక్కల గ్రామాల్లో దొంగతనం చేసే అవకాశాలు ఉన్నందున అందరు జాగ్రత్తగా ఉండగలరు ఈ వ్యక్తి రైల్వే స్టేషన్ లో దిగినప్పుడు పసుపు రంగు నలుపు చుక్కల చోక్క ధరించి ఉన్నాడని తెలిపారు ఎవరికైనా కనిపించినట్లు అయితే చిట్యాల పోలీస్ కు సమాచారం ఇవ్వగలరు అని ఎస్సై ఇరుగు రవికుమార్ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వేముల వీరేశం



**చిట్యాల డిసెంబర్ 16 ( మన సమాజం)** చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి సిరిపంగి చంద్రయ్య కుమారుడి వివాహానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్రా మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, జంపాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30న లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి

**జడ్జి అసదుల్లా షరీఫ్**



లక్షెటిపేట మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో ఈనెల 30న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేసేందుకు న్యాయవాదులు సహకరించాలని లక్షెటిపేట జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్ కోరారు. లక్షెటిపేట కోర్టులోని బార్ అసోసియేషన్ హాలులో శనివారం లోక్ అదాలత్ పై జడ్జి న్యాయవాదులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు పరిధిలో చాలా కాలంగా పెండింగ్ లో ఉండి ఇరువైపులా పార్టీలు రాజీపడే అవకాశం ఉన్న కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలని జడ్జి కోరారు. అంతకు ముందు కోర్టు శతదినోత్సవ వార్షికోత్సవాల్లో బాగంగా జడ్జి తోపాటు సీనియర్ న్యాయవాది అక్కల శ్రీధర్ వివిధ చట్టాలపై జూనియర్ న్యాయవాదులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కారుకూరి సురేందర్ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఇంటి తాళాలు పగలగొట్టి దొంగల చోరీ

**చిట్యాల డిసెంబర్ 16(మన సమాజం)** చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో రాచకొండ సత్తయ్య బుధవారం నాడు కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతి వెళ్లి తిరిగి శనివారం నాడు వచ్చి చూసేసరికి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తన ఇంటి తాళాలు పగలగొట్టి ఇంటిలోకి ప్రవేశించి బీరువాలో ఉన్న నారాయణ తులాల బంగారం కొంత నగదు అపహరించారు అని రాచకొండ సత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు నవీన్ కుమార్ తెలిపారు.

## ఎమ్మెల్యే ఆదేశానుసారం రోడ్ల మరమ్మత్తుల పనులు ప్రారంభం

**బెల్లంపల్లి డిసెంబర్:16: మన సమాజం:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం రైల్వే స్టేషన్ నుండి సోమగూడెం వరకు వెళ్లే ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడి గత కొన్ని సంవత్సరాలుగా పట్టణవాసులు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఎన్నో సంవత్సరాలుగా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి రోడ్లు పాడవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు గత ఎమ్మెల్యేకు తెలిపినప్పటికీ ఆయన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించాడని, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు పాడైపోయిన రోడ్ల విషయమై ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించిన ఆయన సంబంధిత అధికారులకు రోడ్ల మరమ్మతులు యుద్ధ ప్రాతిపాదికన చేపట్టాలని ఆదేశించడంతో సోమగూడెం నుండి కాల్ టాక్స్




ఫ్లైఓవర్ వరకు సంబంధిత అధికారులు రోడ్ల మరమ్మతుల పనులు చేపట్టారు.బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు అధికారులు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించ డంతో ఈ సందర్భంగా ఎమ్మెల్యేని ప్రజలు అభినందిస్తు,రోడ్ల సమస్యను పరిష్కరించినందుకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.


## సింగరేణి మనుగడ కోసం పోరాడేది ఏఐటియుసి సంఘమే



**బెల్లంపల్లి డిసెంబర్:16: మన సమాజం:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సింగరేణి సంస్థలో రాజకీయాల జోక్యంతో సంస్థ 29వేల కోట్ల రూపాయల అప్పుల ఊబిలోకి కూరుకు పోయిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు అన్నారు.శనివారం కాసిపేట గనిపై నిర్వహించిన గేట్ మీటింగ్ లో వారు పాల్గొని మాట్లాడారు.సంస్థ నష్టాల్లోకి వెళ్లడానికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం,గుర్తింపు సంఘం సింగరేణి యాజమాన్యమే వహించాలని అన్నారు.గత పది సంవత్సరాలుగా టిబిజికెఎస్ నాయకులు యాజమాన్యా నికి కార్మిక హక్కులను తాకట్టు పెట్టడం వలన, కార్మికుల సమస్యలు మాట్లాడే వారే కరువైపోయారని అన్నారు.ప్రతి పనికి లంచాల రూపంలో కార్మికులకు అనేక నష్టాలు జరిగాయని, సొంతింటి కల నెరవేరాలని,నూతన బొగ్గు బావులు రావాలని మేనిఫెస్టోలో అనేక విషయాలు పొందుపరచడం జరిగిందని వారు వివరించారు.సింగరేణి కార్మిక వర్గానికి నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పోరాటాన్ని కృషి చేస్తున్న ఏఐటియుసి గుర్తింపు సంఘాన్ని రానున్న ఎన్నికల్లో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నాయకులు కొత్తపల్లి నర్సయ్య,ముస్కె సమ్మయ్య,దాగం మల్లేష్,బియ్యాల వెంకటస్వామి,సుభాష్ చంద్రబోస్,మైనోద్దీన్, బొద్దుల వెంకటేష్,దేవులపల్లి శ్రీనివాస్, నీలయ్య,రాజ్ కొమురయ్య,లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత క్రమశిక్షణతో పాటు,క్రీడ స్ఫూర్తి కలిగి ఉండాలి





**మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి మహేందర్ రెడ్డి సూచన**

**స్థానిక పోలీస్ క్వార్టర్స్ లో వాలీబాల్ కోర్టు ప్రారంభం**

**(మన సమాజం - మందమర్రి)** పోలీస్ శాఖ సిబ్బందికి వ్యక్తిగత క్రమశిక్షణ ఎంతో ఆవశ్యమని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.మహేందర్ రెడ్డి అన్నారు. దీంతో పాటు క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలని ఆయన సూచించారు. స్థానిక పోలీస్ క్వార్టర్స్ ఆవరణలో శనివారం సీఐ మహేందర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగిన సందర్భంగా సిపి రెమా రాజేశ్వరి, మంచిర్యాల్ డిసిపి సుధీర్ రామ్ నాథ్ కేకన్, బెల్లంపల్లి ఏసిపి సదయ్యలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సిబ్బంది వ్యక్తిగత క్రమశిక్షణ కలిగి ఉండి, సమాజంలో ఎలాంటి అసాంఘిక చర్యలు జరగకుండా చూడాలని కోరారు. అదేవిధంగా సిబ్బంది ధైర్యంగా విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. అలాగే వాలీబాల్ కోర్టును ప్రారంభిస్తూ సిబ్బంది అందరూ విధిగా రోజులో ఏదో ఒక సమయం చూసుకొని ఏదో ఒక ఆట తప్పని సరిగా ఆడటం వలన మనసు యొక్క అలసత్వం తొలగి పోయి మానసికంగా ఉల్లాసంతో ఉంటారని సీఐ చెప్పారు. అంతేగాక శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని స్పష్టం చేశారు. అంతకుముందు పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వారాంతపు పరేడ్ నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై పెట్టెం చంద్రకుమార్, రామకృష్ణాపూర్ అదనపు ఎస్సై తానాజీ, దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసిన దివిస్ లాబరేటర్స్ లిమిటెడ్



**చిట్యాల డిసెంబర్ 16(మన సమాజం)** చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్, మండల ప్రాథమిక పాఠశాలలో శనివారం నాడు దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ వారు 2,98,552/- విలువ గల స్కూల్ బ్యాగ్స్,చెప్పులు విద్యార్థిని విద్యార్థులకు గ్రామ సర్పంచ్ రత్నం పుష్ప నరసింహ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ దివీస్ వారు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి విద్యాభివృద్ధి గ్రామాభివృద్ధికి ఎంతగానో తోడుపాటు అందిస్తున్నారని కొనియాడారు. విద్యార్థులు ఉన్నతిగా చదువుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే అంజిరెడ్డి, జి వెంకటరెడ్డి,ఎస్ఎంసి చైర్మన్లు బి నరసింహ,బి మధుసూదన్, ఉపాధ్యాయులు,ఉపాధ్యాయులు దివీస్ అధికారులు వల్లూరు వెంకటరాజు,ఎస్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికలతో విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు మెరుగవుతాయి

**బొడ్డు యాదగిరి**

**కృష్ణవేణి పాఠశాలలో ఎలక్షన్స్**



**చిట్యాల డిసెంబర్ 16(మన సమా జం)** చిట్యాల పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో విద్యార్థులకు క్లాస్ లీడర్, స్కూల్ లీడర్ల ఎంపికలో భాగంగా విద్యార్థులకి ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలు సాధారణ ఎన్నికల మాదిరిగా నిర్వహించారు. క్లాస్ లీడర్ పదవి కోసం ప్రతి తరగతి నుండి ముగ్గురు చొప్పున పోటీలో నిలిచారు. స్కూల్ లీడర్ పదవి కోసం ముగ్గురు పోటీలో నిలిచారు. ఈ సందర్భంగా పోటీలో నిలిచిన అభ్యర్థులు, విద్యార్థులు ఓటు హక్కును వినియోగించు కున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ బొడ్డు యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రజాస్వామ్యంలో జరిగే ఎన్నిక విధానం పిల్లలకు నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఎన్నికలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కె.శ్రీదర్, ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున్ ఖర్గేను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే



**బెల్లంపల్లి డిసెంబర్:16: మనసమాజం:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రజలు ఎమ్మెల్యేగా ఆశీర్వదించి భారి మెజార్టీతో గెలిపించిన తరువాత ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గేను ఢిల్లీలోని ఆయన నివాసంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గం గురించి పూర్తిగా వివరించి నియోజకవర్గ అభివృద్ధిపై సుమారు రెండు గంటలపాటు ఆయనతో చర్చించారు.సానుకూలంగా స్పందించిన ఆయన బెల్లంపల్లి అభివృద్ధి కోసం కాంగ్రెస్ అధిష్టానం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపినట్లు ఎమ్మెల్యే వివరించారు.

## చదరంగం పోటీలలోప్రతిభ కనబరిచి విద్యార్థిలు



**లక్షెట్టిపేట మన సమాజం** రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు ఎంపికైన లక్షెట్టిపేట సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యార్థినులు 15వ తేదీన మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి అండర్ 14.17 చదరంగం పోటీలలో లక్షెట్టిపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ముగ్గురు విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి ఈనెల 17 ,18, 19 తేదీలలో నిర్వహించే రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలకు అండర్ 14 విభాగంలో డి శ్రీహర్షిని అండర్ 17 విభాగంలో జై రాజహంస జై మల్లేశ్వరి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎం లలిత కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన ఈ క్రీడాకారులను వైస్ ప్రిన్సిపల్ కే .మహేశ్వరరావు పిడి పిటి మల్లికా మమత మంచిర్యాల్ జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ పరిమళ హౌజ్ పేరెంట్స్ రజితదేవి,ఉమాదేవి ,భవాని పాఠశాల అధ్యపక బృందం అభినందించారు.

# డిస్మిస్ కార్మికులతో దోబూచులాట..?

**న్యాయ వ్యవస్థను విస్మరించి గుర్తింపు సంఘాల నంగనాచి వేషాలు**
**డిస్మిస్ తేదీకి మూడేళ్ల ముందు వంద మాస్టర్లు ఉండాలనే నిబంధన**
**40 యేళ్ళ వయస్సు కూడా దాటకూడదనే విచిత్ర వాదన**
**ఈ లోపాయికారీ ఒప్పందాలు కుదుర్చుకున్న ఉద్దండ నాయకులెవరు..?**
**ఆయా యూనియన్ల ఆధ్వర్యంలో ఇప్పించిన ఉద్యోగాలెన్ని..?**
**సమాధానం ఇస్తారా లేదంటే వైఫల్యాలు కప్పి పుచ్చుకుంటారా..?**





**(మన సమాజం – మందమర్రి)** సింగరేణి కాలరీస్ సంస్థలో డిస్మిస్ ప్రక్రియ పైశాచికత్వం కార్మిక చట్టాలకు లోబడి జరిగిందా..? లేకపోతే సంస్థ నిర్దేశించుకున్న సొంత మార్గదర్శకాల(కోడ్ ఆఫ్ డిసిప్లిన్) ప్రకారం జరిగిందా..? ఇందులో ఏదీ నిజం..? జాతీయ కార్మిక సంఘాల నాయకులమని పెడబొబ్బలు కొట్టే నేతలు.. గుర్తింపు కార్మిక సంఘంగా అధికారం వెలగబెట్టిన వారు ఏం సమాధానం చెబుతారు..? ఇప్పుడిదే చర్చ సాగుతోంది. ట్రేడ్ యూనియన్ నాయకులంటే కార్మికుల న్యాయమైన హక్కుల పరిరక్షణ కోసం పోరాటం చేస్తారని అంటుంటారు.. అయితే సింగరేణి కార్మికుల విషయంలో జరిగిందేమిటి..? న్యాయ వ్యవస్థ పరిధి దాటి లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకోవాలని సూచించిందెవరు..? డిస్మిస్ తేదీకి అటువైపు మూడేళ్లలో ఒక్క యేడాదైన వంద మాస్టర్లు ఉండాలనే నిబంధన ఎవరి కోసం..? 40 యేళ్ళ వయస్సు దాటకూడదనే నియమం మరెవరి ప్రయోజనం కోసం..? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్పాల్సిన అవసరం, ఆవశ్యకత ఇంతకు మునుపు గుర్తింపు కార్మిక సంఘంగా బాధ్యతలు నిర్వర్తించిన వారే సమాధానం ఇవ్వాల్సి ఉంది. సింగరేణి కాలరీస్ సంస్థలో నూతన పారిశ్రామిక విధానాల పుణ్యమా కార్మికుల కొలువులు, వారి ఉనికికే ప్రమాదం ఏర్పడింది. కోలిండియాలో ఎక్కడా లేని విధంగా గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల సంప్రదాయం తీసుకొచ్చిన సింగరేణి యాజమాన్యం గెలిచిన యూనియన్ తోనే సంప్రదింపులు జరిపాలని, మిగిలిన కార్మిక సంఘాలకు ముకుతాడు వేయాలని భావించింది. ఇందులో సంస్థ ఉన్నతాధికారులు పక్కాగా విజయవంతం అయ్యారు. అయితే కార్మిక చట్టాలను చదివి చదివి తలవెంట్రుకలు నడిచాయని చెప్పుకునే వామపక్ష యూనియన్ నాయకులు జరగబోయే పరిణామాలను అంచనా వేయడంలో ఫెయిల్ అయ్యారు. పక్కాగా తొలి గుర్తింపు ఎన్నికల్లో గెలిచిన ఏఐటీయూసీ నిర్వాకమే ఇందుకు కారణం. కోడ్ ఆఫ్ డిసిప్లిన్ పేరిట గైర్హాజరు కార్మికుల పై డిస్మిస్ కొరడా ఝుళిపిస్తుంటే గుడ్లప్పగించి చూశారు. తాము చదివిన, అధ్యయనం చేసిన చట్టాల ప్రకారమే కార్మికులను డిస్మిస్ చేశారా..? అనే సోయి లేకుండా వ్యవహరించారు. వారి నిర్లక్ష్యపు నిర్వాకం మూలంగానే జరగరాని ఘోరం జరిగిపోయింది. వేల మంది కార్మికులు కొలువులు కోల్పోయి బజారున పడాల్సి వచ్చింది.

### ఏమిటి లోపాయికారీ ఒప్పందం...

కోడ్ ఆఫ్ డిసిప్లిన్ పెట్టుకుంది సింగరేణి సంస్థ. ఆర్థిక భారం, ఉద్యోగాల కుదింపు లక్ష్యంగానే సంస్థ ఉన్నతాధికారులు ముందుకు కదిలారు. ఈ ఉపద్రవాన్ని యూనియన్లు ఏ కోశానా గ్రహించలేదు. దీంతో గైర్హాజరు అవుతున్న కార్మికుల పని బట్టింది యాజమాన్యం. ఒక్క యేడాదిలోనైనా 100, 75, 50 ఇలా మాస్టర్లు లేవనే సాకుతో ఇంటి దారి పట్టించారు. కనీసం ఆరోగ్య పరిస్థితులు.. ఇతరత్రా కారణాలు ఏమిటని కూడా చూడలేదు. ఇవన్నీ కూడా 1998లో తొలి గుర్తింపు కార్మిక సంఘంగా గెలిచిన ఏఐటీయూసీకి తెలుసు. మూడు సార్లు ఏఐటీయూసీ, రెండు సార్లు ఐఎన్టీయూసీ, ఓ దఫా టీబీజీకేఎస్ అధికార పగ్గాలు చేపట్టిన డిస్మిస్ కార్మికుల పట్ల మానవతా దృక్పథంతో ఆలోచించలేదనే విమర్శలు ఉన్నాయి. సింగరేణి యాజమాన్యానికి యూనియన్ నాయకులు పూర్తిగా సరెండర్ అయిపోయారనే అభిప్రాయాలు ఉన్నాయి. న్యాయ వ్యవస్థ పరంగా ఏమీ చేయలేక యాజమాన్యంతో అడ్డదిడ్డ ఒప్పందాలు కుదుర్చుకున్న ఘనత వారికే దక్కింది. డిస్మిస్ తేదీకి ముందు ఒక్క యేడాదిలోనైనా 100 మాస్టర్లు ఉండాలని, వయస్సు 40 సంవత్సారాలు దాటొద్దని నిబంధనలు పెట్టుకున్నారు తప్పితే సాధ్యాసాధ్యాలు ఏమిటీ.? రోడ్డున పడి అడుక్కు తింటున్న గని కార్మికుల పరిస్థితి ఏంటి అనే దిశగా ఇంగిత జ్ఞానాన్ని ప్రదర్శించలేక పోయారు.

### 'సుప్రీం' తీర్పులు ఉన్న సంగతి సోయి లేదా..?


సింగరేణి కార్మికులను ఉద్యోగాల నుండి ఉన్నఫళంగా ఊడగొట్టిన తీరు కార్మిక చట్టాలకు విరుద్ధంగా జరిగిందనేది యూనియన్ నాయకులకు తెలియదా అనేది కోటి డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది. కేవలం సింగరేణి యాజమాన్యం రూపొందించుకున్న 'కోడ్ ఆఫ్ డిసిప్లిన్(సంస్థ మార్గదర్శకాలు)' ప్రకారం గైర్హాజరు పేరిట తొలగించారని, ఇది అన్యాయమని వాదించిన నాథుడే లేకుండా పోయారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పులను కూడా రివ్యూ చేసుకునే స్థితిలో లేని నాయకుల వల్లే కార్మిక వర్గం మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. వాస్తవానికి గైర్హాజరు నెపంతో ఉద్యోగం నుండి తొలగించాలని ఏ కార్మిక చట్టాల్లో పొందు పరచలేదు. కనుకనే కొన్ని కేసుల్లో సుప్రీంకోర్టు పలు తీర్పులు ఇచ్చింది. 'ది కోర్ట్స్ హైవ్ హెల్డ్ దట్ ది ఎక్స్ ట్రీమ్ పనిష్మెంట్ కెనాట్ బి ఇంపోజ్ డ్ ఫోర్ మెర్ ఆబ్సెన్స్ ఫ్రం డ్యూటీ' అని తీర్పు వెలువరించింది. అదేవిధంగా గవర్న మెంట్ సెవిరల్ కేసెస్ హాడ్ క్లియర్లీ హెల్డ్ దట్ ఆబ్సెన్స్ ఫ్రం సర్వీస్ కెనాట్ బి ఈక్వేటెడ్ విత్ గ్రేస్ మిస్ కండక్ట్ అండ్ ఎక్స్ ట్రీమ్ పనిష్మెంట్ కెనాట్ బి అవార్డెడ్ ఇన్ ది కేస్ మోర్ ఆబ్సెన్స్ ఫ్రం సర్వీస్ అండ్ తజ్ హ్యాడ్ డైరెక్టెడ్ ది రెయిన్ స్టేట్మెంట్ ఆఫ్ ది పర్సన్స్ ఇంటూ సర్వీస్ విత్ మైనర్ పనిష్మెంట్' అంటూ మరో తీర్పు ఇచ్చిన సందర్భం ఉంది. వీటిని ఈ జాతీయ కార్మిక సంఘాల నాయకులు చదివారా లేదా అని యావత్తూ కార్మిక వర్గం వాపోతోంది.

# మంచిర్యాలలో మారిన రాజకీయం




**అదిలాబాద్ :** మంచిర్యాల పురపాలక సంఘం చైర్మన్, బీఆర్ఎస్ పార్టీకి చెందిన పెంటరాజయ్య, వైస్ చైర్మన్ గాజుల ముకేశ్ గౌడ్ లపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లు కలెక్టర్ సంతోష్ బాదవత్ కు నోటీసు అందజేశారు. 26 మంది కౌన్సిలర్ లు కలెక్టర్ కార్యాలయంకు ప్రత్యేక బస్ లో వెళ్లారు. కలెక్టర్ ను కలిసి సంతకాలతో కూడిన వినతిపత్రం ను సమర్పించారు. అవిశ్వాసంకు అవసరమైన కౌన్సిలర్ ల సంఖ్యా బలం తమకు ఉందని కాంగ్రెస్ పక్ష నాయకుడు రావుల ఉప్పలయ్య, ఉప నాయకుడు వేములపళ్ళు సంజీవ్ కలెక్టర్ కు తెలిపారు. మెజార్టీ సభ్యులు ఉన్నందున చైర్మన్ పెంటరాజయ్య, వైస్ చైర్మన్ గాజుల ముకేశ్ గౌడ్ లపై అవిశ్వాసం కోసం సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. కలెక్టర్ 15 రోజుల్లో సంతకాలు చేసిన కౌన్సిలర్ వివరాలను విచారిస్తారు. ఆ తరువాత ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అవిశ్వాసం తీర్మానంకు అవకాశం ఇస్తారు. అయితే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గెలుపొందడంతో బీఆరెస్ కౌన్సిలర్ లు 17 మంది కౌన్సిలర్ లు కాంగ్రెస్ లో చేరారు. ఐదుగురిని అప్పట్లో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు బీఆరెస్ లో చేర్చుకోగా.. తాజాగా ప్రేమసాగర్ రావు ఏకంగా 17 మందిని కాంగ్రెస్ లో చేర్చుకుని దివాకర్ రావుకు అవిశ్వాసం అనే రిటర్న్ గిఫ్ట్ ఇచ్చారు. మంచిర్యాల జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి ఎదురుదెబ్బతగిలింది. ఆ పార్టీకి చెందిన కౌన్సిలర్లు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మూడు రోజుల వ్యవధిలోనే 13 మంది కౌన్సిలర్లు హస్తం గూటికి చేరారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంచిర్యాల మున్సిపాలిటీలో 36 మంది కౌన్సిలర్లు ఉండగా.. ప్రస్తుతం 24 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్‌కు మద్దతుగా ఉన్నారు. అటు బీఆర్ఎస్ కౌన్సిలర్ల సంఖ్య 12కు పడిపోయింది. దీంతో మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసానికి కౌన్సిలర్లు సిద్ధమైనట్టు తెలుస్తోంది. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడితే మున్సిపల్ చైర్మన్ రాజయ్యతో పాటు వైస్ చైర్మన్ ముఖేష్ గౌడ్‌కు పదవి గండం తప్పదని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో.. ఆ పార్టీలోకి జంపింగ్‌లు ఎక్కువయ్యాయి. ఇప్పుడు మంచిర్యాల మున్సిపాలిటీ కాంగ్రెస్ సొంతమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే అభివృద్ధి కోసమే వాళ్లంతా పార్టీలోకి వస్తున్నట్టు చెప్తున్నారు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు. అవిశ్వాసానికి అవసరమైన సంఖ్యాబలం పెరగడంతో క్యాంపు రాజకీయాలకు అవసరం లేకుండా పోయింది. చైర్మన్, వైస్ చైర్మన్ పై అవిశ్వాసం పెట్టనున్నట్లు వారు మీడియాతో తెలిపారు.

# గులాబీలో అసమ్మతులు




**వరంగల్ :** మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత శంకర్ నాయక్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎవరి జోలికి వెళ్లనని, తన జోలికి ఎవరన్నా వస్తే సహించేది లేదని, తన సత్తా ఏంటో చూపిస్తానని అన్నారు. గూడూరులో బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఓటమిపై కార్యకర్తలు, అభిమానులు ఆయన ఎదుట కంటతడి పెట్టుకున్నారు. మండల, గ్రామస్థాయి నాయకులు కన్నీటితో ఆయన వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో శంకర్ నాయక్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా తాను చేసిన అభివృద్ధే కనిపిస్తుందని, కార్యకర్తలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. 'నాకు 54 ఏళ్లు క్రాస్ అయ్యాయి. బ్రతికిన కాడికి చాలు వేట మొదలైంది. నియోజకవర్గ ప్రజలను కాపాడుకునే సత్తా ఉంది. నా జోలికి వస్తే ఒక్కొక్కరి లెక్క తేలుస్తా. నా ఓటమికి గల కారణాలేంటో నాకు తెలుసు. మన పార్టీలోనే ఉంటూ నాకు వెన్నుపోటు పొడిచారు. బీఆర్ఎస్ లో ఉంటూ కాంగ్రెస్ పార్టీ కోసం పని చేశారు. నేను భూకబ్జాలకు పాల్పడ్డానని తప్పుడు ప్రచారం చేశారు. వాటిని నిరూపించాలని సవాల్ విసిరినా ఒక్కటీ నిరూపించలేకపోయారు. మానుకోటలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధే కనిపిస్తుంది. నేనేంటో ఉమ్మడి వరంగల్ జిల్లాలో అందరికీ తెలుసు. మళ్లీ మీ కోసం వస్తా. ఇప్పుడు నన్ను ఆపేవాడు ఎవరూ లేరు. ఆపే శక్తి కూడా ఎవరికీ లేదు.' అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ తాను అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు చెప్తే పోలీసులు వినరని, బీఆర్ఎస్ నేతలను చూసి పోలీసులు భయపడతారని శంకర్ నాయక్ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో అమలు చేసిన పథకాలనే కాంగ్రెస్ ప్రభుత్వం తమ పథకాల పేరిట పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రతిపాదించిన కల్యాణ లక్ష్మి చెక్కులను వారు పంపిణీ చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పిన 6 గ్యారెంటీల పథకాలు ఏ ఒక్కటీ కూడా ముందుకు సాగవని, మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే అని కార్యకర్తలతో వ్యాఖ్యానించారు. మరోవైపు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు సైతం సొంత పార్టీ నేతలపైనే తీవ్ర విమర్శలు చేశారు. వరంగల్ ఆత్మ గౌరవం ఉన్న జిల్లా అయిన వరంగల్ నుంచి ఎర్రబెల్లి, సత్యవతికి మంత్రి పదవులు ఇస్తే ఉద్యమకారులు బాధ పడ్డారన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ లో జర్నలిస్ట్ లతో చిట్ చాట్ లో కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ వాదం, ఉద్యమం తెలియని వారికి మంత్రి పదవి ఇస్తే ఎట్లా అధినేత వాస్తవాలు వినే అవకాశం ఇస్తే ఎవరైనా చెబుతారు, వాస్తవాలు చెప్పే వారు బయట, జోకుడు గాల్లు లోపల ఉంటే ఎలా వాస్తవాలు తెలుస్తాయి అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఖమ్మంలో ప్రతిసారి బయట గెలిచిన వారిని పార్టీలోకి తెచ్చుకుంటే నేతలు గ్రూపులుగా విడిపోయారు. ఎర్రబెల్లిని మంచి లీడర్ అంటే ప్రజలు ఉరికించి కొడతారు. ఎర్రబెల్లి చక్కిలి గింతలు పెట్టడం తప్పా ఎవ్వరికీ రూపాయి సహాయం చేయరు. కొన్ని జిల్లాల్లో మా ఎమ్మెల్యేలు ప్రజలకు ఇరిటేషన్ పెంచారు. దానిని ఎలా మేనేజ్ చేయాలో పార్టీకి ప్లాన్ లేకపోతే ఎలా గెలుస్తాం అన్నారు. వరంగల్ జిల్లాలో మాజీ ఎమ్మెల్యేలకు సెక్యూరిటీ అవసరం లేదు కుక్కలు కూడా వారి వెంట పడవు అని సెటైర్లు వేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనగామ, స్టేషన్ ఘనపూర్ మినహాయించి మిగతా పది స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. తెలంగాణ రాష్ట్రంలో అసలు అధికారంలో లేక బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ తెగ మదన పడుతున్న వేళ, పుండు మీద కారం చల్లినట్టు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు తాజాగా హాట్ కామెంట్స్ చేశారు. తక్కెళ్లపల్లి రవీందర్ రావు కూడా టీడీపీ నుంచే బీఆర్ఎస్ లోకి వెళ్లారు. కానీ ఆయన ఉద్యమం ఊపందుకోక ముందే వెళ్లారు టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా చేశారు. అయితే ఆయనకు కేసీఆర్ ఎప్పుడూ టిక్కెట్ కేటయించలేదు. ఉద్యమం ఊపందుకుని గెలుపు ఖాయమని భావించిన తర్వాత కొత్త నేతలు వచ్చి చేరడంతో ఆయనకు అవకాశాలు మిస్ అయ్యాయి. చివరికి 2021లో ఆయనకు ఎమ్మెల్యేకోటాలో ఎమ్మెల్సీ ఇచ్చారు కేసీఆర్. కానీ ఆయనకు పెద్దగా ప్రాధాన్యం లభించలేదు. జిల్లా నుంచి ఇద్దరు మంత్రుల ఉండటంతో ఆయనకు పార్టీ కార్యక్రమాల్లోనూ పెద్దగా ప్రాధాన్యం లభించడం లేదు. ఇప్పుడు శాసనమండలిలో కాంగ్రెస్ పార్టీకి బలం అవసరమైనందున .. రవీందర్ రావు ఇలా సొంత పార్టీపై విమర్శలు చేయడం ఆసక్తికరంగా మారింది.

## బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతే!

-మొదటి పేజి తరువాయి



తెలంగాణను అప్పగించామని బీఆర్ఎస్ నేతలు చెప్పడం సిగ్గు చేటని మండి పడ్డారాయన. . కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ నుంచి ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులంతా అవినీతి, అరాచకాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజల సొమ్మును దోచుకుతిన్నారని మండిపడ్డారు. వాళ్ల అవినీతిని త్వరగా బయట పెట్టి... వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతకంటే ముందే వాళ్ల పాస్ పోర్టులను రేవంత్ ప్రభుత్వం సీజ్ చేయాలని సూచించారు. లేదంటే విదేశాలకు పారిపోయే అకాశముందని హెచ్చరించారు. అలాగే ఈ అరాచకాలకు కారకులైన కేసీఆర్ సీఎంగా ఉండగా సీఎంఓలో పదవీ విరమణ చేసిన అధికారులు కూడా అడ్డగోలుగా ప్రజల ఆస్తులను దోచుకుని తెలంగాణను సర్వనాశనం చేశారని బండి సంజయ్ ఆరోపించారు. వాళ్ల పాస్ పోర్టులను కూడా స్వాధీనం చేసుకోవాలని, కేసీఆర్ అనారోగ్యంతో ఉన్నందున ఆరోగ్యం కుదటపడే వరకు వేచి చూడాలన్నారు.

### బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతే!

పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చు. దేశమంతా మోదీ హవా నడుస్తోంది. ముచ్చటగా మూడోసారి 350 సీట్లతో బీజేపీ కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయం. దేశవ్యాప్తంగానే కాదు.. తెలంగాణలోనూ కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉండనుంది. బీఆర్ఎస్ అడ్రస్ ఇక గల్లంతే. పార్టీ గెలుపే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలని బీజేపీ కార్యకర్తలకు బండి సంజయ్ పిలుపు ఇచ్చారు.

## ఈనెల 19 నుంచి జూనియర్ డాక్టర్ల సమ్మె



**హైదరాబాద్:** జూనియార్ డాక్టర్లు పలు డిమాండ్ల సాధన కోసం సమ్మె నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు జూడాల సంఘం శనివారం నోటీసు జారీ చేసింది. ఈ నెల 19 నుంచి జూనియర్ డాక్టర్ల సమ్మె ప్రారంభిస్తామని జూడాల సంఘం డీఎంఈ రమేశ్‌రెడ్డికి ప్రకటించారు. జూనియర్ డాక్టర్ల స్టైఫండ్ విడుదల, బకాయిల చెల్లింపులే తమ ప్రధాన డిమాండ్ అని పేర్కొన్నారు. డిసెంబర్ 19న పెద్దఎత్తున జూనియర్ డాక్టర్లు సమ్మెకు దిగుతారని ఆయన నోటీసులో వెల్లడించారు.

## అసెంబ్లీలో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్..


-మొదటి పేజి తరువాయి



రాష్ట్రంలో స్వేచ్ఛ అనేదే లేకుండా చేశారని విమర్శించారు.
తెలంగాణను రూ. 5 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చారని భట్టి మండిపడ్డారు.
కల్పించుకున్న కేటీఆర్ పదేళ్ల బీఆర్ఎస్ పాలనను విధ్వంసం అంటే 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనను ఏమనాలి? అని ప్రశ్నించారు. కొత్త ప్రభుత్వానికి 3 నెలల సమయం ఇద్దామని కేసీఆర్ చెప్పారని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షమేనని పేర్కొన్నారు. పదవుల కోసం పెదాలు మూసిన చరిత్ర కాంగ్రెస్‌దని విమర్శించారు.
కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి.. కొందరు ఎన్నారైలకు ప్రజాస్వామ్య స్ఫూర్తి అంటే అర్థం తెలియట్లేదని ఎద్దేవా చేశారు. మనం ప్రయత్నించినా వారు తెలుసుకోరని అన్నారు. సభ్యుల సంఖ్య ముఖ్యం కాదని, ప్రజాస్వామ్య స్ఫూర్తి ఉండాలని పేర్కొన్నారు. కేసీఆర్‌కు పదవులు ఇచ్చింది కాంగ్రెస్సేనని, కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాపై పోరాడింది కాంగ్రెస్సేనని గుర్తు చేశారు.
సీఎం ప్రసంగం మధ్యలో కలగజేసుకున్న హరీశ్‌రావు.. రేవంత్‌రెడ్డి సభను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. పోతిరెడ్డి ప్రాజెక్టును ఆపాలని కోరింది తామేనని, ఆరు కారణాలతో ఆ రోజు రాజీనామా చేశామని గుర్తు చేశారు. అప్పుడు ఒక్క పీజేఆర్ తప్ప ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా మాట్లాడలేదని అన్నారు. కాంగ్రెస్‌కు ఆ రోజు భిక్ష పెట్టింది తామేనని, తమతో పొత్తుపెట్టుకోవడం వల్లే నాడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ.. సోనియాను బలిదేవత అన్నది ఎవరో అందరికీ తెలుసన్నారు. మేనిఫెస్టోలో హామీలను అమలు చేయాలని, రాష్ట్రంలోని కోటిన్నర మంది మహిళలు రూ. 2,500 ఎప్పుడు వేస్తారా? అని ఎదురుచూస్తున్నారని అన్నారు.

## 21 వైనాట్ 15 అంటున్న టీ కాంగ్రెస్

-మొదటి పేజి తరువాయి



తెలంగాణలో 17 లోక్ సభ స్థానాలు ఉండగా దాదాపు 15 స్థానాలు కచ్చితంగా గెలుచుకోవాలని పక్క ప్లాన్ వేస్తున్నారు. ఒక్కో పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. అయితే మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో 13 పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ చాలా స్పష్టమైన ఆధిక్యాన్ని సాధించి విజయం సాధించింది. ప్రస్తుతం ఏయే పార్లమెంట్ పరిధిలో పార్టీ బలంగా ఉంది, ఎక్కడ బలహీనంగా ఉందో అన్నదానిపై పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ లు లెక్కలు వేసే పనిలో పడ్డారు. దక్షిణ తెలంగాణలోని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1, నల్గొండ 1, మహబూబ్ నగర్ 2, వరంగల్ లో 2 తప్ప మిగిలిన అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ గెలుచుకోవడంతో వాటి పరిధిలో ఉన్న పార్లమెంట్ స్థానాలైన ఖమ్మం ,మహబూబ్ నగర్ , నాగర్ కర్నూల్, వరంగల్, మహబూబాబాద్, నల్గొండ, భువనగిరి లోక్ సభ స్థానాలు కచ్చితంగా గెలుస్తామని భావిస్తున్నారు. ఇక వీటితో పాటు పెద్దపల్లి, కరీంనగర్, జహీరాబాద్, చేవెళ్లలలో కూడా పెద్దగా ఇబ్బంది ఉండదని అక్కడ కొంచెం కష్టపడితే అవి కూడా విజయం సాధించవచ్చని భావిస్తున్నారు. ఇక గత ఎన్నికల్లో మల్కాజిగిరి ఎంపీ గా రేవంత్ రెడ్డి విజయం సాధించారు. ఈసారి కూడా కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని నేతలు చెప్తున్నారు..కానీ గ్రేటర్ హైదరాబాద్ లో ఒక్క స్థానం కూడా గెలవకపోవడంతో హైదరాబాద్ , సికింద్రాబాద్‌లలో గెలవడం ఎలా అన్నదానిపై చర్చిస్తున్నారు. ఇక ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ 4 అసెంబ్లీ స్థానాలు గెలిచినప్పటికీ ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో మాత్రం ఖానాపూర్ ఒక్కటే విజయం సాధించింది, మిగిలినవి పెద్దపల్లి పార్లమెంట్‌లోకి వెళ్లడంతో ఈ లోక్ సభ స్థానం లో బీజేపీ ప్రభావం అధికంగా ఉంది. నిజామాబాద్ జిల్లాలో 4 స్థానాలు గెలిచిన ఎల్లారెడ్డి జహిరాబాద్ పార్లమెంట్‌లో ఉండడంతో కొంత ఇబ్బందికరం అని భావిస్తున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో కేవలం మెదక్ అసెంబ్లీ మాత్రమే కాంగ్రెస్ గెలుచుకుంది.. మిగిలినవి బీఆర్ఎస్ గెలుచుకుంది. దీంతో ఇక్కడ బీఆర్ఎస్ ప్రభావం అధికంగా ఉండనుంది. ఇప్పటికప్పుడు పార్లనెంట్ ఎన్నికలు జరిగిన 13 స్థానాలు కైవసం చేసుకుంటామని హస్తం నేతలూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. కానీ ఎన్నికల్లోపు 15 -16 లోక్ సభ స్థానాలు గెలుచుకునేలా వ్యూహాలు రచిస్తున్నారు. మరి కాంగ్రెస్ వ్యూహం ఎంత వరకు వర్కవుట్ అవుతుందో చూడాలి

# 1971 యుద్ధంలో భారత్‌కు ఇజ్రాయెల్ చేసిన సాయం ఏమిటి?



ఈరోజు డిసెంబర్ 16.. భారతదేశ చరిత్రలో నేడు విజయ దినోత్సవం. 1971వ సంవత్సరంలో ఇదే రోజున పాకిస్తాన్ రెండు ప్రాంతాలుగా విడిపోయింది. దక్షిణాసియాలో కొత్త దేశం బంగ్లాదేశ్ ఉనికిలోకి వచ్చింది. బంగ్లాదేశ్ విమోచనకు జరిగిన ఈ యుద్ధంలో భారత సైన్యం, బంగ్లాదేశ్ సైన్యం కలసిగట్టుగా పాకిస్తాన్ సైన్యంతో పోరాటం సాగించాయి. ఈ యుద్ధం 13 రోజులపాటు కొనసాగగా, 90 వేల మంది పాకిస్తాన్ సైనికులు భారత సైన్యం ముందు తమ ఆయుధాలు ప్రయోగించారు. ఆ విపత్కర సమయంలో భారత్ తన అత్యంత విశ్వసనీయ మిత్రదేశమైన ఇజ్రాయెల్ నుండి సహాయం పొందింది. రెండు దేశాల మధ్య బంధం ఈనాటిది కాదు. 1971లో జరిగిన భారత్-పాకిస్తాన్ యుద్ధంలో ఇజ్రాయెల్ కూడా భారత్‌కు సహాయం చేసిందనే విషయం చాలా కొద్ది మందికి మాత్రమే తెలుసు. ?ప్రముఖ రచయిత శ్రీనాథ్ రాఘవన్ '1971' పేరిట ఒక పుస్తకాన్ని ఇటీవల వెలువరించారు. దీనిలో 1971 నాటి భారత్-పాకిస్తాన్ యుద్ధానికి సంబంధించిన అనేక విషయాలు వెల్లడించారు.

న్యూఢిల్లీలోని నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీలో ఉంచిన పీఎన్ హక్సర్ పత్రాల ఆధారం చేసుకుని పలు కీలక అంశాలను రాఘవన్ వెల్లడించారు. పీఎన్ హక్సర్ అప్పటి ప్రధాని ఇందిరా గాంధీకి సలహాదారు. రాఘవన్ 'హక్సర్ పత్రాల'పై పరిశోధన చేశారు. ఆ సమయంలో భారతదేశం ఇజ్రాయెల్ నుండి సహాయం పొందిందని రాఘవన్ తన పుస్తకంలో పేర్కొన్నారు.

ఫ్రాన్స్‌లోని భారత రాయబారి డీఎన్ ఛటర్జీ 1971, జూలై 6న ఒక నోట్‌తో ఇజ్రాయెల్ ఆయుధ ప్రతిపాదన గురించి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు తెలియజేసినట్లు రాఘవన్ ఆ పుస్తకంలో పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనను ఇందిరా గాంధీ ఎదుట ఉంచగా, ఆమె వెంటనే అంగీకరించారు. దీని తరువాత ఇంటెలిజెన్స్ ఏజెన్సీ రా(ఆర్ఏడబ్ల్యు)ద్వారా ఇజ్రాయెల్ నుంచి ఆయుధాలను స్వీకరించే ప్రక్రియ ప్రారంభమైంది. ఆ సమయంలో ఇజ్రాయెల్ ఆయుధాల కొరతతో బాధపడుతోందని ఆ పత్రాలు చెబుతున్నాయి. అయితే ఇరాన్‌కు ఇచ్చిన ఆయుధాలను భారతదేశానికి ఇవ్వాలని అప్పటి ఇజ్రాయెల్ ప్రధాని గోల్డా మీర్ నిర్ణయించారు. '1971' పుస్తకంలోని వివరాల ప్రకారం.. ఈ రహస్య బదిలీని నిర్వహించే సంస్థ డైరెక్టర్ ష్లోమో జబుల్డోవిచ్ ద్వారా ఇందిరా గాంధీకి.. ఇజ్రాయెల్ ప్రధాని హిబ్రూ భాషలో ఒక నోట్ పంపారు. ఇందులో ఆయుధాలకు బదులుగా దౌత్య సంబంధాలు అభ్యర్థించారు. ఆ సమయంలో భారతదేశానికి ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలు లేవు. అయితే ఆ సమయంలో రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడలేదు. పీవీ నరసింహారావు భారత ప్రధానిగా ఉన్న సమయంలో అంటే 1992లో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడ్డాయి. 1948లో ఇజ్రాయెల్ ఏర్పాటుకు వ్యతిరేకంగా భారత్ ఓటు వేసింది. ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదంలోనూ భారతదేశం పాలస్తీనియన్లకు మద్దతు పలికింది.

## విపశ్యన ధ్యానానికి ఢిల్లీ సీఎం



**ఢిల్లీ:** ఢిల్లీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ పదిరోజుల పాటు విపశ్యన ధ్యానానికి వెళ్లనున్నారని అధికారులు తెలిపారు. ఢిల్లీ శీతాకాల సమావేశాలు ముగిసిన వెంటనే డిసెంబర్ 19 నుంచి పది రోజుల పాటు ధ్యానానికి వెళ్లనున్నారు. ఆయన ఏ ప్రదేశంలో ఉన్న సెంటర్‌కు వెళ్లనున్నారనేది మాత్రం బయటకు వెల్లడించలేదు. విపశ్యన అనేది పురాతన భారతీయ ధ్యాన పద్ధతి. దీనిలో అభ్యాసకులు వారి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి కోర్సు పూర్తయ్యే వరకు(పది రోజుల పాటు) మాట్లాడటం ద్వారా లేదా సంజ్ఞల ద్వారా సంభాషణకు దూరంగా ఉంటారు. అభ్యాసకులు ధ్యాన కేంద్రం నుంచి బయటకు రావడం నిషిద్ధం. బయటి వ్యక్తులు కేంద్రంలోకి వెళ్లడం కూడా ఉండదు. కేజ్రీవాల్ చాలా కాలంగా విపశ్యన సాధన చేస్తున్నారు. ఈ పురాతన ధ్యాన విధానాన్ని అభ్యసించడానికి గతంలో బెంగళూరు, జైపూర్‌తో సహా అనేక ప్రాంతాలకు వెళ్లారు. కేజ్రీవాల్ ప్రతి ఏడాది విపశ్యన ధ్యానం కోర్సుకు వెళ్తుంటారు. ఈ ఏడాది కూడా డిసెంబర్ 19 నుంచి డిసెంబర్ 30 వరకు ధ్యానంలో ఉంటారు.

## లోక్‌సభ అలజడి ఘటన.. మరో అరెస్ట్

ఢిల్లీ: లోక్‌సభ అలజడి ఘటన కేసులో మరో వ్యక్తిని ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. రాజస్థాన్‌కు చెందిన మహేష్ కుమావత్ అనే వ్యక్తిని శనివారం అదుపులోకి తీసుకున్నారు. గంట సేపు ప్రశ్నించిన అనంతరం.. ఢిల్లీ పోలీసులు అరెస్ట్ ప్రకటన చేశారు. ఈ కుట్రలో మహేష్ కూడా భాగం అయ్యాడని పేర్కొంటూ.. కేసులో ఆరో నిందితుడిగా అతని పేరును చేర్చారు. రాజస్థాన్ నాగౌర్ జిల్లాకు చెందిన మహేష్.. ఘటన జరిగిన తేదీన ఢిల్లీకి వచ్చినట్లు పోలీసులు నిర్ధారించుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఢిల్లీ పోలీసులు నలుగురిని తొలుత అరెస్ట్ చేశారు. అయితే వాళ్లకు సహకరించడం, వాళ్ల ఫోన్లను ధ్వంసం చేయడం లాంటి అభియోగాల మీద లలిత్ ఝా అనే వ్యక్తిని ఇది వరకే పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కుట్ర కేసులో లలిత్‌నే కీలక నిందితుడిగా పోలీసులు భావిస్తున్నారు.



### ఇద్దరూ లొంగుబాటు

గురువారం లలిత్‌తో పాటు మహేష్ కూడా లొంగిపోయినట్లు తెలుస్తోంది. లలిత్ అరెస్ట్‌ను శుక్రవారం పోలీసులు నిర్ధారించగా.. మహేష్‌ను, అతని బంధువు కైలాష్‌ను సైతం ప్రశ్నించిన పోలీసులు అరెస్ట్ చేయకుండా వదిలేశారు. అయితే శనివారం మరోసారి మహేష్‌ను ప్రశ్నించిన పోలీసులు ఆ తర్వాతే అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు. పార్లమెంటులో ఘటనల అనంతరం లలిత్ ఝా ఢిల్లీ నుంచి రాజస్థాన్‌కు పారిపోయాడు. అక్కడ మహేష్ అతనికి ఆశ్రయం ఇచ్చినట్లు తెలుస్తోంది. అంతేకాదు.. నలుగురు నిందితుల ఫోన్లను ధ్వంసం చేసేందుకు లలిత్‌కు మహేష్ సహకరించాడని పోలీసులు నిర్ధారించుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో.. లలిత్‌తో పాటు మహేష్‌ను కూడా సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం ఢిల్లీ నుంచి రాజస్థాన్‌లో వాళ్లు తిరిగిన ప్రాంతాలకు తీసుకెళ్లనున్నారు. అలాగే.. పార్లమెంట్‌లోనూ 'సీన్ రీక్రియేషన్' చేయనున్నట్లు తెలుస్తోంది.

### మరో ప్లాన్‌తో..

పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా.. డిసెంబర్ 13వ తేదీన లోక్‌సభలో జీరో అవర్ కొనసాగుతుండగా ఒక్కసారిగా అలజడి రేగింది. ఇద్దరు వ్యక్తులు పబ్లిక్ గ్యాలరీ నుంచి వెల్ వైపుగా దూసుకెళ్లే యత్నం చేశారు. అయితే నిలువరించిన ఎంపీలు.. వాళ్లను చితకబాది భద్రతా సిబ్బందికి అప్పగించారు. ఈలోపు కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. కలర్ స్మోక్ షెల్స్‌ను ప్రయోగించారు. అదే సమయంలో బయట కూడా ఇద్దరు నిరసన వ్యక్తం చేస్తూ కనిపించారు. వాళ్లనూ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా నిందితులు విస్తూపోయే వివరాలు వెల్లడించినట్లు తెలుస్తోంది. లోక్‌సభలో అలజడి ఘటనలో నిందితులు తొలుత తమకు తాము నిప్పంటించుకోవడం వంటి ప్రణాళికలూ రూపొందించినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే.. చివరకు ఆ ప్రయత్నాలను విరమించి, బుధవారం అమలు చేసిన ప్లాన్‌తో ముందుకెళ్లినట్లు తెలిపారు. మరోవైపు.. ఈ కేసులో ఇద్దరు నిందితులకు విజిటర్ పాసులు జారీ చేసిన భాజపా ఎంపీ ప్రతాప్ సింహా వాంగ్మూలాన్ని కూడా పోలీసులు నమోదు చేయాలని యోచిస్తోన్నట్లు సమాచారం.


# అయ్యప్ప భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయండి

**న్యూఢిల్లీ:** కేరళలోని శబరిమల అయ్యప్పస్వామి క్షేత్రంలో కనీస ఏర్పాట్ల లేమి కారణంగా భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కేరళ ముఖ్యమంతి పినరయి విజయన్‌కు లేఖ రాశారు. శబరిమలలో అయ్యప్పస్వాములకు కనీస సౌకర్యాలు కల్పించే విషయంలో కేంద్రప్రభుత్వం తరపున సంపూర్ణసహకారం ఉంటుందని ఆయన లేఖలో పేర్కొన్నారు. అయ్యప్పస్వామి భక్తులు 40 రోజులపాటు చేసే ఆధ్యాత్మిక భావనతో కూడిన మండల దీక్ష ఆ తర్వాత.. శబరిమలలో కొలువైన స్వామివారిని దర్శించుకోవడం హిందూ ధర్మంపట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసానికి నిదర్శనం. ప్రతి ఏటా నవంబర్ నుంచి జనవరి మధ్యలో కోటిమందికిపైగా భక్తులు వివిధ రాష్ట్రాలనుంచి మండలదీక్షను పూర్తిచేసుకుని అయ్యప్పస్వామి దర్శనం కోసం కేరళ రాష్ట్రంలోని శబరిమలకు వస్తున్న విషయం తెలిసిందే. ప్రతిఏటా శబరిమలకు తెలుగు రాష్ట్రాల (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) నుంచి వచ్చే భక్తుల సంఖ్య 15 లక్షలకు పైగానే ఉంటుంది. అయితే ఈసారి శబరిమలలో అయ్యప్పస్వామి సన్నిధానంలో ఏర్పాట్లు సరిగాలేని కారణంగా భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నట్లు.. భక్తుల ద్వారా, పత్రికలు, చానళ్లలో వస్తున్న వార్తల ద్వారా తెలుస్తోంది. ఇటీవలే.. శబరిమల అయ్యప్ప సన్నిధానంలో.. దర్శనం సందర్భంగా కనీస ఏర్పాట్లులేక తొక్కిసలాటలో ఓ బాలిక చనిపోయిన విషయం తెలిసి చాలా బాధకలిగింది. శబరిమలలో అయ్యప్పస్వాములకు తీవ్ర అసౌకర్యం ఎదురవుతున్న సందర్భంలో.. ప్రభుత్వం తరపున తగిన సంఖ్యలో ఉద్యోగులను, ఇతర సిబ్బందిని శబరిమలలో మోహరించి..



భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయగలరని కోరుతున్నాను. శబరిమలపై, భక్తుల పాదయాత్ర మార్గాల్లో.. భోజనం, నీరు, వైద్యంతో సహా స్వాములకు అవసరమైన ఇతర ఏర్పాట్లను వెంటనే చేయగలరని మనవి చేస్తున్నాను. అయ్యప్పస్వామి మండల దీక్షలో ఉన్న భక్తులకు శబరిమల యాత్ర సందర్భం గా కనీస సౌకర్యాలు కల్పించడం, వారి యాత్ర భక్తిప్రద్రంగా, శుభప్రదంగా జరిగేలా చూడడం అత్యంత అవసరం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం భక్తులకు సౌకర్యార్థం అందించేందుకు సిద్ధంగా ఉంది. భక్తులకు ఏర్పాట్లు చేసే విషయంలో.. పంబానది పరిసరాలు, సన్నిధా నం వరకు పాదయాత్ర, ట్రెక్కింగ్ జరిగే ప్రాంతాల్లో భక్తులకు సహాయం చేసే విషయంలో.. స్వచ్ఛంద సేవాసంస్థలను కూడా భాగస్వాములను చేసేదిశగా చొరవతీసుకోవాలని కోరుతున్నాను. ఈ విషయంలో మీరు వీలైనంత త్వరగా.. ప్రత్యేక చొరవతీసుకుని రాష్ట్ర ప్రభుత్వ యంత్రాగాన్ని మోహరించి అన్నిరకాల చర్యలు తీసుకోవాలని ఆకాంక్షిస్తు న్నానని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

## బొద్దింకను చంపబోయి.. ఏకంగా ఇంటినే తగలబెట్టాడు



రాజమౌళి ఈగ సినిమా గుర్తుంది కదా.. అందులో విలన్‌ను ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగిస్తుంది. చివరకు ఈగను చంపడానికి ప్రయత్నించి ఏకంగా ఇంటిని తగలబెట్టుకోవడమే కాక.. తాను చస్తాడు. సరిగ్గా ఇలాంటి సీన్ జపాన్‌లో రిపీట్ అయ్యింది. బొద్దింకను చంపే ప్రయత్నంలో ఓ వ్యక్తి ఏకంగా ఇంటిని తగటబెట్టాడు. ఏమైందంటే.. జపాన్‌కు చెందిన ఓ వ్యక్తి ఇంట్లోకి బొద్దింక చొరబడింది. దీంతో ఎలాగైనా దాని భరతం పడదామని, పెద్ద మొత్తంలో బొద్దింకల్ని చంపే స్ప్రేను పిచికారీ చేశాడు. అంతే సీన్ మొత్తం రివర్స్ అయ్యింది. ఒక్కసారిగా మంటలు అంటుకొని పేలుడు సంభవించింది. ఎలక్ట్రానిక్ వస్తువులపై స్ప్రే చేయడంతో మంటలు చెలరేగాయి. ఈ ధాటికి అపార్ట్‌మెంట్ మొత్తం మంటలు వ్యాపించగా, సదరు వ్యక్తి స్వల్పగాయాలతో బయటపడ్డాడు. ఎలక్ట్రికల్ అవుట్‌లెట్‌ల దగ్గర పురుగుమందులను పిచికారీ చేయడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ది స్ట్రెయిట్స్ టైమ్స్‌లోని ఒక నివేదిక పేర్కొంది. పిచికారీ స్ప్రేలల్లో ప్రొపేన్, బ్యూటేన్‌తో పాటు ఆల్కహాల్ వంటి మండే స్వభావం ఉన్న ప్రొపెల్లెంట్‌లు ఉంటాయని, వీటి వల్ల ఒక్కోసారి ఇలా పేలుడు జరిగే అవకాశం ఉందని రిపోర్టులో వెల్లడైంది.

## హమాస్ అంతమే ధ్యేయంగా ఇజ్రాయెల్ సైన్యం దాడులు



**టెల్ అవీవ్:** హమాస్ అంతమే ధ్యేయంగా ఇజ్రాయెల్ సైన్యం దాడులు చేస్తోంది. ఇదే వరసలో ఉగ్రవాదులుగా భావించి హమాస్ చెరలో బందీలుగా ఉన్న ముగ్గురు వ్యక్తులను ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) కాల్చి చంపింది. షజయాలో జరుగుతున్న దాడుల్లో పొరపాటున ముగ్గురు బందీలపై కాల్పులు జరిపగా.. వారు మృతి చెందినట్లు ఇజ్రాయెల్ సైనికాధికారులు తెలిపారు. ఈ ఘటనపై తాము కూడా విచారం వ్యక్తం చేస్తున్నట్లు సైన్యం పేర్కొంది. మరోమారు ఈ తప్పిదం జరగకుండా జాగ్రత్త పడతామని తెలిపింది. ప్రాణాలు కోల్పోయినవారిలో ఒకరు ఇజ్రాయెల్‌లోని కెఫర్ అజా ప్రాంతం వ్యక్తిగా గుర్తించగా.. మరో వ్యక్తి యోటమ్ హైమ్ ప్రాంతవారని పేర్కొన్నారు. మూడో వ్యక్తి వివరాలను బాధితుని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు గోప్యంగా ఉంచింది. ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం అక్టోబర్ 7న ప్రారంభం అయింది. నాటి నుంచి యుద్ధం భీకరంగా నడుస్తోంది. ఇరువైపుల నుంచి భారీ స్థాయిలో నష్టం జరిగింది. హమాస్‌ను అంతం చేసే దిశగా ఇజ్రాయెల్ ముందుకు వెళుతోంది. ఈ యుద్ధంలో ఇజ్రాయెల్ వైపు 1200 మంది బలయ్యారు. అటు.. హమాస్ వైపు 18,700 మంది ప్రాణాలు కోల్పోయారు.

## ఆ డబ్బుతో కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు: ఎంపీ ధీరజ్ ప్రసాద్



**ఢిల్లీ:** ఒడిశా కేంద్రంగా మద్యం వ్యాపారం చేస్తున్న ఓ సంస్థకు సంబంధించి పలు ప్రాంతాల్లో ఆదాయ పన్ను శాఖ(ఐటీ) సోదాలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఘటన అధికారులు ఆశ్చర్యపోయే విధంగా ఏకంగా రూ.351 కోట్లు పట్టుబడి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అయితే ఆ మద్యం వ్యాపార సంస్థతో కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు ధీరజ్ ప్రసాద్ సాహూకు సంబంధం ఉన్నట్లు బీజేపీ నేతలు తీవ్రమైన ఆరోపణలు చేశారు. తాజాగా ఈ వ్యవహారంపై మొదటిసారిగా కాంగ్రెస్ ఎంపీ ధీరజ్‌ప్రసాద్ స్పందించారు. ఐటీ దాడుల్లో పట్టుబడిన డబ్బు తనది కాదని తెలిపారు. ఆ డబ్బు తన కుటుంబ సభ్యులు, వారి వ్యాపార సంస్థలకు చెందినవని స్పష్టం చేశారు. కావాలంటే తన అకౌంట్ వివరాలను వెల్లడించడానికి సిద్ధమని తెలిపారు. 'నాపై వస్తున్న ఆరోపణలకు విచారం వ్యక్తం చేస్తున్నా. ఐటీ దాడుల్లో పట్టుబడిన డబ్బు నాకు చెందినవి కావు. దాడుల్లో పట్టబడిన డబ్బుకు కాంగ్రెస్ పార్టీ, ఇతర పార్టీలతో ఎటువంటి సబంధం లేదు. ఆ సొ?మ్ము నాది కాదు. నా కుటుంబ సభ్యులకు చెందిన మద్యం సంస్థలది. నేను నా అకౌంట్ వివరాలు ఇవ్వడానికి సిద్ధం' అని అన్నారు. ఐడీ దాడుల్లో పట్టుబడ్డ సొమ్ము తనది కాదని, అది తన కుటుంబ సభ్యులకు చెందినవారిదని తాను ముందే చెప్పినట్లు తెలిపారు. ఐటీ శాఖ ఆ ధనాన్ని.. నల్లధనం అంటుందని తెలిపారు. తాన వ్యాపార రంగంలో లేనని స్పష్టం చేశారు. ఆ డబ్బుపై తన కుటుంబ సభ్యులు సమాధానం చెబుతారని అ?న్నారు. ఈ విషయంలో ఎవరు ఏం అనుకున్న పట్టుబడిన డబ్బు.. కాంగ్రెస్‌పార్టీకి గానీ, మరే ఇతర పార్టీలకు గాని సంబంధం లేదనని వెల్లడించారు.